Regd. No. H. 18

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 28-8-70

ప్రగతి బుక్ సెంటర్

'పూర్ణా క్యాంటీన్' ఎదురువీధిలో
14/402 ట్రంకురోడ్డు - నెల్లూరు.

మీకు కావలసిన ఇంగ్లీషు, తెలుగు, నవలలు, ఆర్థిక, సాంఘిక రాజకీయ, అభ్యుదయ సాహిత్య గ్రంథములు, పిల్లల రంగు రంగు బొమ్మలతోకూడిన పుస్తకములు మావద్ద దొరకును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 34

నెల్లూరు శ్రీ లీలామహల్లో
28-8-70 శుక్రవారంనుండి

THE
DESPERADOS
"ది డెస్పరాడోస్"

దోపిడిదొంగల దారుణచర్యలు.
కలర్ చిత్రం.

# కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ సంజీవయ్యా?

## అధికార కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన-

## బ్రహ్మానందరెడ్డి-చెన్నారెడ్డి సమావేశంతో తెలంగాణా మంత్రుల్లో చిత్రమైన సంచలనం



"పూర్వ" మిత్రులైన బ్రహ్మానందరెడ్డి గారు, డా॥ చెన్నారెడ్డి ఒకసారి కలిసినంత మాత్రాన ఇద్దరూ ఏకాభిప్రాయానికివచ్చేస్తారనికాని, తెలంగాణా సమస్యకు శాశ్వతమైన పరిష్కారం ఏదో ఏర్పడిపోతుందని కాని ఎవరూ ఆశించలేదు.

**మా హైదరాబాదు విలేఖరి**

కనుక, ఢిల్లీనుంచి తిరిగిరాగానే "నేను తీసుకునేచర్యలు సమగ్రమైనరాష్ట్రంప్రాతిపదికగానే జరుగుతాయి"ని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పడంకాని; "ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ధ్యేయం విషయంలోగాని లేక ఇందుకు ప్రజాభిప్రాయ సేకరణద్వారా నిర్ణయం తేవాలనిగాని మేం కోరుతున్న విషయంలోగాని మార్పులేదు"ని డా॥చెన్నారెడ్డి ప్రకటించడంకాని, స్థానిక రాజకీయ వర్గాలకు విస్మయాన్ని కలిగించలేదు.

ప్రధానమంత్రి పిలుపుపైనే డా॥ చెన్నారెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధానమంత్రిని కలుసుకునే ముందే, ముఖ్యమంత్రి ఢిల్లీచేరి తమ పాతమిత్రుని కలుసుకున్నారు. అంతకు పూర్వమే కొండాలక్ష్మణ్ ప్రభృతులు, చెన్నారెడ్డిగారి అనుయాయులు బాగారెడ్డి మొదలైనవారు బ్రహ్మానందరెడ్డిగారిని కలుసుకొనడం,అధికారకాంగ్రెసు పార్టీలో చేరిపోతామని వాగ్దానంచేయడం జరిగింది.

ప్రధానమంత్రి కేదివిధంగానైనా సరే సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనే ముందు అన్నివిధాలా తమ పార్టీకి లోకసభలో మెజారిటీ లభ్యం అయేట్టు చూసుకోవాలని వుంది. తెలంగాణాలో ప్రత్యేక రాష్ట్రాందోళనే లేకపోతే, అధికార కాంగ్రెస్‌పార్టీకి కనీసం నూటికి 60 వంతులు సీట్లు సునాయాసంగా హస్తగతమవుతాయి. అందుకే ఆమె ఏ విధంగానైనా ఈ ఆందోళనకు భరతవాక్యం చెప్పించాలని వుంది. ఈ కోరిక తీరాలంటే ఆమే చొరవ తీసుకోవాలని తెలంగాణాకు చెందిన పార్లమెంటు సభ్యులు ఆమెకు నచ్చచెప్పగలిగారు.

అంతేకాక తెలంగాణా ప్రాంతీయ సంఘానికి కొన్ని చట్టబద్ధమైన అధికారాలనిచ్చి, తెలంగాణా సర్వీసులు, అభివృద్ధి, తెలంగాణా నిధులులాంటి ప్రధానమైన విషయాలపట్ల నిర్ణయాధికారాన్ని ఇవ్వడం ద్వారా తెలంగాణా సమస్యాపరిష్కారానికి

—కొరవ 11 వ పేజీలో

# శ్రీహరికోట రాకెట్ కేంద్రం-పులింజేరికుప్పందిగ్బంధనం

## -శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రకటన

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఈక్రింది ప్రకటన చేస్తున్నారు:

శ్రీహరికోట దీవుల్లో రాకెట్ కేంద్రం నెలకొల్పుతున్నారనీ, అందుకు ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయనీ అందరూ ఎరిగినదే. పులింజేరికుప్పం గ్రామాన్నితప్ప అక్కడి దీవుల్లోని తక్కిన అన్ని గ్రామాలను ఖాళీచేయిస్తున్నారు. పులింజేరికుప్పానికి మూడువైపులా రాకెట్ కేంద్రానికి నిర్ణయించిన స్థలంక్రింద, ప్రజా సంచారానికి వీలులేని ప్రదేశం క్రింద పరిగణించి వున్నారు. నాల్గోవైపు సరే సముద్రమున్నది. ఇందువల్ల పులింజేరికుప్పం గ్రామస్థులు ఇతర ప్రదేశాలకు పోడానికి దారిలేకుండాపోయే పరిస్థితి దాపురించింది. ఈవిషయాన్ని గత ఆరునెల్లుగా ఆందోళన చేస్తున్నారు. వినేదిక్కు లేదు. ఇటీవల కేంద్రమంత్రిగారికి శ్రీయుతులు పురం సుబ్బరెడ్డి, ఎర్రపరెడ్డి, బద్దెపూడి పేరారెడ్డి, పి. సి. రెడ్డిగార్లు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు కలెక్టరు ఈ ఇబ్బందిని గుర్తించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లుకూడా తెలుస్తున్నది.

ఈసమస్యను, ఆ గ్రామస్తుల రాకపోకలు స్తంభించిపోయే పరిస్థితి ప్రభుత్వం గుర్తించకుండా వుండడం శోచనీయమైనది. సూళ్లూరుపేట ప్రాంతాలకు వారు రావాలంటే హెలికాఫ్టర్‌ద్వారా రావల్సి వుంటుంది. ఆగ్రామాన్నికూడా అక్వైయిర్ చేసి వేరేప్రదేశాన్ని వారికి చూపడమో, లేదా రహదారి సౌకర్యాలు సమకూర్చడమోగాని వెంటనే జరగాలి. లేకుంటే అక్కడి ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం కాగలవు.

కొత్తచేను, చెన్నుగారిపాలెం వగైరా గ్రామాలను ఖాళీచేయిస్తున్నారు. వారికి వేరేస్థలం కోపూరు తాలూకాలో చూపుతున్నారు. రాచర్లపాడువద్ద వారికి యివ్వదలచిన స్థలాన్ని గెజిట్‌నోటిఫికేషన్‌ద్వారా ప్రకటించినట్లు తెలుస్తున్నది. బదులు యివ్వదల్చిన స్థలాలను వారికి స్వాధీనపర్చి, ఇండ్లుకట్టుకునేదాకా వున్నప్రదేశాన్ని ఖాళీచేయడం సాధ్యమయ్యేపనికాదు; సరి అయిన గడువు వాళ్ళకిచ్చి పునరావాస వసతులు సమకూర్చి న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను.



PDSAB1376TE-A

# ఈ సంవత్సరం మీ రాశిఫలం

మీ జాతక చక్రం మీకు మంచి అదృష్టాన్ని సూచిస్తోంది. కాలం కలసి వస్తోంది. రవి ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. వరుణ, శుక్రగ్రహాలు మీకు అన్ని విధాల అనుకూలంగా ఉన్నాయి. ఆంధ్ర బ్యాంక్ మీ వైపే చూస్తోంది. అన్ని విధాల సత్వర సహాయం అందజేయటానికి సంసిద్ధంగా ఉంది.
విత్తనాలు, ఎరువులు, మరియు ఇతర వ్యవసాయక పరికరాలకు మీకు ధన సహాయం చేస్తుంది.
భూమాత అనునయంగా మీవైపే చూస్తోంది.
నేడే శుభదినం. మీ అన్ని వ్యవసాయక అవసరాలకు వెంటనే సంప్రదించండి.

THE ANDHRA BANK LTD

దిఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు:
సుల్తాన్ బజార్ హైదరాబాద్
కె. గోపాలరావు
చేర్మను
యం. వి. సుబ్బారావు
జనరల్ మేనేజరు

ఆంధ్ర ప్రదేశ్‌లో అధికమైన బ్రాంచీలుగల బ్యాంకు

# స్వతంత్ర దినోత్సవాలు

(9 వ పేజీ తరువాయి)

ఆల్లో జి. వ. చైర్మన్ శ్రీ మేగోర కూడా నాలుగుమాటలు మాట్లాడారు.

## దేశభక్తులకు తేనీరు సత్కారం

వెంకటాచలం సమితిరాజా రామిరెడ్డి దశరథరామరెడ్డి ప్రతిఏటా ఆనవాయితీగా చేస్తున్నట్లే ఈ ఆగస్టు 15 తేది కూడా విందుచేసారు- షష్టి పూర్తి జరుపుకున్న వృద్ధ కాంగ్రెసువారుల్ని మరచిపోకుండా పిల్చి తననుంచి చిన్న టీపార్టీ సత్కారంచేసి పంపారు.

## కరెంటుకు శంకుస్థాపన

ఆగస్టు 15 తేదిన కొండగుర్తుగా పెట్టుకుని ప్రతిఊళ్లో ప్రతిఏటా పొరబిన్న అభివృద్ధి పని పూనుకుని వుత్సాహకరమైన వాతావరణంలో పాక ప్రారంభోత్సవమో, శంకుస్థాపనో ఏర్పాటుచేసుకొని దీక్షగా పనులు జరుపుకుంటేనే స్వాతంత్ర్యదినోత్సవం సజీవంగా జరిగినట్లు లెక్కలోకి వస్తుంది. అప్పుడే దేశాభివృద్ధికి నిజమైన పునాదులు పడినట్లు లెక్కవడుతుంది. అట్లాగాకుండా ఏదో లాంఛనప్రాయంగా మొక్కుబడి చెల్లించినట్లు జండా ఎగురవేసి, చప్పట్లు కొట్టుకుని, పసిపిల్లలముందు పాకడంపుడు వుపన్యాసాలుదంచి ఆఖర్లో పప్పరమెంట్లుపంచి జనగణమనతో భరత వాక్యం పాడేస్తే ఏమొస్తుంది?

ఈ ధోరణిలో చూచినప్పుడు కనుపూరు (వెంకటాచలంసమితి) గ్రామస్తుల్ని అభినందించవల్సివుంటుంది. స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఈ పూరివాళ్లు కరెంటుకు శంకుస్థాపన చేసుకున్నారు. ఎలక్ట్రిసిటీ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎ. శ్యామసుందర్ విద్యుత్ ప్రసారానికిగాను స్తంభం నాటి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంలో ఆయుర్వేద ఆసుపత్రివద్ద జరిగిన చిన్న సమావేశంలో సమితి రాజా రామిరెడ్డి దశరథ్య మాట్లాడుతూ గ్రామానికి త్వరలో విద్యుచ్ఛక్తి వచ్చేందుకు కృషిచేసిన సర్పంచ్ శ్రీ బాలు వెంగయ్యను అభినందిస్తూ; చవటపాలెం, కనుమూరు గ్రామాలకు కూడా కరెంటుసౌకర్యం కల్గించాలని ఇ. ఇ. గారిని కోరారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ కటారి చెంచుకృష్ణయ్య, బి.డి.వో శ్రీ మాల్యాద్రి ప్రభృతులు వుపన్యసించారు. సర్పంచ్ శ్రీ వెంగయ్య వందన సమర్పణ చేశారు.

## ప్రాథమిక పాఠశాల
## కమ్యూనిటీ రేడియో

ముంగమూరుగ్రామ పంచాయితీ పరిధిలో చెందిన సాంబశివపురంలో స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం, కమ్యూనిటీ రేడియో ప్రారంభోత్సవం ఏర్పాటు చేయబడ్డాయి. సర్పంచ్ కె. వి. రమణారెడ్డిగారు యీ రెంటినీ ప్రారంభంచేసారు. గ్రామ యువజనసంఘ కన్వీనర్ పి. శ్రీరాములు, పాలా సుబ్బరామయ్య ప్రభృతులు ఈ రెండు ప్రారంభోత్సవాల వెనుక వుత్సాహంగా పనిచేసారు.

వచ్చే సంవత్సరం ఆగస్టు 15 నాటికి ఈ కొత్త స్కూలుకు బెంచీలు, కుర్చీలు, ఇతరపరికరాలు, స్కూలుముందు తోట వగైరాలు సమకూర్చుకునే కార్యక్రమం తలపెట్టి పూర్తిచేసుకుంటే బాగుంటుంది.

## పఠనా వేదిక

కోవూరుసమితి పోట్లపాలెం పాఠశాలలో శ్రీ కోటంరెడ్డి ద్వారకనాథరెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకగా జరిగింది. ఈ వుత్సవ సందర్భంగా శ్రీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాఠశాలకు పఠనా వేదికను, లాకర్ బెంచీలను (సుమారు 200 రూపాయల ఖర్చుతో) శాశ్వతంగా వుండేటట్లు నిర్మించి పాఠశాలకు బహూకరించారు. అంతేగాక పేద పిల్లలకు పలకలు, బలపాలు పంచిపెట్టారు. పంచాయితీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరు పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. హెడ్మాష్టరు యమ. ఆదిశేషు, ఇతర టీచర్లు సభ వేడుకగా జరిగేందుకు తోడ్పడ్డారు.

## నాటకాలు, ఆటల పోటీలు

★ కోవూరు తాలూకాఫీసు కాంపౌండులో ఆగస్టు 15 తేది రాత్రి 10 గంటలకు నాటక కాలక్షేపం వుండింది. డిప్యూటీ మునసబు శ్రీ ఇ. వరదారెడ్డి, తాసిల్దారు శ్రీ ఎస్. మాలకొండయ్య, న్యాయవాదులు, ఇతర పురప్రముఖుల సమక్షంలో శ్రీ సరస్వతి నాట్యమండలిచే 'శ్రీకృష్ణ రాయబారం' పౌరాణిక నాటక ప్రదర్శన వుండింది. ఇద్దరు కృష్ణులు నటించారు. ప్రభుత్వ ప్లీడరు బి. వి. రమణారెడ్డి వుపన్యాసంకూడా వుండింది.

★ బుచ్చిరెడ్డిపాలెం సమితిలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జి. వ. చైర్మన్ శ్రీ మేగోరకు రెడ్ కార్పెట్ రిసెప్షన్ (ఎర్ర తివాచీ మీద నడిచే యోగం) లభించింది. సమితి ఉద్యోగ బృందాన్ని శ్రీ మేగోర మొదటిసారిగా కల్సుకుని లఘు ప్రసంగం చేసారు. సమితి ఆఫీసు, పంచాయితీ బాలికల హైస్కూలు, హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో సమితిరాజా సేన కూడా వాలంటరీ జెండా ఎగురవేశారు. బహూపన్యాసాలుకూడా సాగాయి.

సాయంత్రం స్థానిక లలితకళా సమితి దంతవేదాంతం, పరాజిత నాటకాలను, ఏకపాత్రాభినయాలను ప్రదర్శించారు. డాక్టరు పి. సీతారామారావు బహుమతి ప్రదానం చేసారు.

ఈ సందర్భంగా పాత చలోక్తి వినబడింది- బుచ్చి హైస్కూలు విద్యార్థి, సమితి అధ్యక్ష సోదరుడూ జి. వ. చైర్మన్‌గా ఎన్నికకావడం రివాజైందని. పాత చైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికూడా బుచ్చి స్టూడెంట్, కోట సమితిరాజా సోదరుడు!

పొదలకూరులో ఆగస్టు 15 తేది వేడుకను పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఆటలపోటీలు జరిగాయి. స్థానిక అధికారులు కూడా ఈ పోటీల్లో వుత్సాహంగా పాల్గొన్నారు. బి. డి. వో. శ్రీ జి. రఘురాం 'బెస్ట్ ఆల్‌రౌండర్'గా ప్రయిజుపొందడం గమనార్హమైన విశేషం. జి. వ. హైస్కూలులో జరిగిన సభలో బహుమతి ప్రదానంతోబాటు వుపన్యాసాలుకూడా వుండినాయి. పొదలకూరు హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ కృష్ణశాస్త్రి, ఎం. ఆర్. చౌదరి, సోమశిల ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఎస్. జి. కృష్ణమూర్తి వగైరాలు మాట్లాడారు.

—కొరవ 11 వ పేజీలో


వరి పైరు నాటే ముందు,
కలుపు తీసే ముందు సుఫల ఎరువు వాడండి
15:15:15, 18:18:9 మరియు 20:20:0.

మీ వరి పంటకు కావాల్సిన సత్తువ
పదార్థాలన్నీ సుఫల ఎరువులో ఉన్నాయి.
మీపైరు బాగా ఎదుగుతుంది.
సుఫల అన్ని పంటలకు పనికొస్తుంది. ఏ
నేలకైనా వాడొచ్చు. ఇదిగో చూడండి
సుఫల వల్ల కలిగే యింకా కొన్ని లాభాలు.

సుఫల ఎరువులో సారం బాగా ఉంది.
ఖర్చు తక్కువ. నిలవచేయటం తేలిక.
సుఫల పోలిథీన్ తొడుగు వేసిన గోనె
సంచుల్లో వస్తుంది గనక చెమ్మపీల్చదు.
గడ్డకట్టదు.




పూసకట్టుగా రంగువేసి ఉంటుంది గనక
తేలిగ్గా పోల్చుకోవచ్చు. కల్తీ చేయడం
చాలా కష్టం.

సుఫల 15 : 15 : 15 గులాబీ రంగులో
18 : 18 : 9 పసుపు రంగులో
20 : 20 : 0 బూడిద రంగులో

మాచేత నియమింపబడిన వ్యాపారస్థుల వద్ద
ఆంధ్రప్రదేశ మంతటా దొరుకుతుంది.



ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ట్రాంబే యూనిట్, ఏరియా ఆఫీస్ : 5-10-178, ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్.
mcm/7/I


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thippanaluvari Street Nellore. (A. P.)